ప్రజాశక్తి

శనివారం 17 ఆగస్టు 2024 12 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

(Fully Computerised CBS Bank)

RBI లైసెన్సు నెం. RPCD. (H).CO.OP./ 18/05.08.03/2011-12, Dt. 28-11-2012

చిత్తూరు జిల్లా మహిళా సంఘాలకు డి.సి.సి. బ్యాంకు నీరాజనం

పొదుపు మహిళ సాధికారతే మన డి.సి.సి. బ్యాంకు ధ్యేయం

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ. 2.00 లక్షల నుండి రూ. 20.00 లక్షల వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా పొందే ఋణముల వల్ల స్వయం సహాయక గ్రూపులకు కలుగు ప్రయోజనాలు

* ఋణములపై అత్యంత తక్కువ వడ్డీ 9% (కేవలం 75 పైసలు మాత్రమే)
* ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి డాక్యుమెంటేషన్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి ఇన్స్పెక్షన్ ఛార్జెస్ లేవు
* ఋణము మంజూరు సమయంలో ఋణ మొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు.
* ఎటువంటి ఇన్సూరెన్స్ పథకముల కొరకు ఒత్తిడి చేయడం జరగదు.
* కేవలం రూ. 250/-లతో పొదుపు ఖాతా ప్రారంభము చేయబడును.
* ఇతర బ్యాంకులలో ఋణం పొంది ఋణ ఖాతాను ముగించి తదుపరి డోస్ ఋణం కొరకు వెయిటింగ్‌లో వుండి డి.సి.సి. బ్యాంకునకు మైగ్రేట్ అయ్యే గ్రూపులకు సీనియారిటీని పరిగణలోకి తీసుకొని అర్హత మేరకు ఋణ సౌకర్యం.
* పొదుపు గ్రూపులకు తెలియకుండా వారి ఖాతాల నుండి ఎటువంటి అదనపు ఛార్జెస్ వసూలు చేయబడవు.
* రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చు వడ్డీ రాయితీ మరియు ఇతర మొత్తములు ఖాతాలోకి నేరుగా జమచేయబడును.
* పొదుపు మహిళల్లారా! రండి మన బ్యాంకులో పొదుపు / ఋణ ఖాతా ప్రారంభించండి. మన డి.సి.సి. బ్యాంకు అందించే అద్భుతమైన ప్రయోజనాలు పొందండి. ఎటువంటి అదనపు ఛార్జెస్ లేకుండా సేవలందించే సహకార బ్యాంకును ఆదరించి మిమ్మల్ని మీ యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోండి.

పూర్తి వివరములకు సంబంధిత బ్రాంచి మేనేజరును సంప్రదించండి.

జూనియర్ డాక్టర్ల నిరసన

24 గంటలు ఓపీ సేవలు బహిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ, చిత్తూరు అర్బన్

కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్ను అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎంఎ ఆధ్వర్యంలో ఎస్వీఎంసీ, స్విమ్స్ జూనియర్ డాక్టర్లు నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ఓపీలు, ఇతర వైద్య సేవలను (అత్యవసర వైద్య సేవలు మినహా) బహిష్కరించారు. ఆయా ఆసుపత్రుల ప్రధాన భవనం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్‌కత్తాలోని కార్ మెడికల్ కళాశాలలో రాత్రి విధుల్లో ఉన్న ఓ జూనియర్ డాక్టర్ ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రిలో గదిలో శవమై ఉందని, పోస్టుమార్టంలో ఆమెపై అత్యాచారం జరిపి, ఆపై హత్య చేసినట్లు వెల్లడైందని తెలిపారు. ఈ దారుణ ఘటనకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి , కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉండే వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కళాశాలకు చెందిన వందలాది మంది జూనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరులో గాంధీ విగ్రహం ఎదుట మెడికోల ధర్నా

చిత్తూరు నగరంలో గాంధీ కూడలి వద్ద అపోలో వైద్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు శివకష్ణ గౌడ్, మేఘన, చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలిపై అల్లరి మూకలు అత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజ సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో రెండు చోట్ల ఇలాంటి అఘాయిత్యం జరిగిందన్నారు దీనిపైన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడం బాధాకరమన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు వైద్య విద్యార్థుల పోరాటం ఆగదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం అత్యవసర సేవలు మినహాయించి, ఇతర అన్ని రకాలైన సేవలను బాయ్‌కాట్ చేస్తున్నట్లు హెచ్చరించారు.

19న శ్రీసిటీలో పర్యటించనున్న చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ ఈనెల 19న శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేయనున్న నేపథ్యంలో, ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఎస్పి సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సల్‌తో కలిసి చేశారు. శ్రీసిటీ ప్రతినిధులు వివరిస్తూ 8 పరిశ్రమలకు భూమిపూజ, 16 పరిశ్రమలు ప్రారంభానికి, ఐదు పరిశ్రమలకు ఎంఒయులను సిఎం చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ ఏర్పాటు, షెడ్డు, భద్రత ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభోత్సవాలు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రి ఫాక్స్‌కాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అదనపు ఎస్పి లు వెంకట్రావు, కులశేఖర్, ఆర్డీఓ కిరణ్ కుమార్, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్, జిల్లా ఇంఛార్జి పరిశ్రమల శాఖ అధికారి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, శ్రీసిటీ ప్రతినిధులు పీ. ముకుంద రెడ్డి రెసిడెంట్ డైరెక్టర్, భగవాన్ పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెబాట : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెబాట పట్టక తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ధర్నా నిర్వహించి, అనంతరం సమ్మె నోటీసును రుయా సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె నోటీసు అందజేసిన 14 రోజుల్లో సమస్యలను పరిష్కరించని యెడల సమ్మెలోకి వెళతామన్నారు. గతంలోనూ అనేకమార్లు వినతిపత్రాలు అందజేశామని గుర్తు చేశారు. హామీలు తప్ప, పరిష్కారం చూపలేదన్నారు. రుయాలో గతంలో 500 పడకలు ఉన్నపుడు ఎంఎన్ఒ ఎఫ్ఎన్ఒ తోటీలు, మహిళా బార్బర్లు, పురుష బార్బర్లు 250 మంది పనిచేసేవారని, ఇపుడు ఆస్పత్రి విస్తరించి 1268 పడకలు ఉన్నా కార్మికుల సంఖ్య బెడ్లకు అనుగుణంగా పెరగకపోగా తగ్గించారన్నారు. ప్రస్తుతం వీరి సంఖ్య 85 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఒక్కో కార్మికుడు, కార్మికురాలు 13 వార్డుల్లో పనిచేయాల్సి వస్తుందన్నారు. పనిభారంతో కార్మికులు బీపీలు, సుగర్, హార్ట్ అటాక్‌లతో ఒత్తిడితో కూడిన అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ధర్నాలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, రుయా ఆస్పత్రి కార్యదర్శి బి.గురవయ్య మాట్లాడుతూ బతికున్న మనిషిని వార్డులకు షిఫ్ట్ చేయాలంటే అంబులెన్స్ సౌకర్యం ఉందని, ఒకవేళ దురదృష్టవశాత్తు మనిషి చనిపోతే తరలించడానికి ఎటువంటి సౌకర్యం లేదన్నారు. టీబీ వార్డులో చనిపోతే అక్కడనుంచి మెయిన్ బిల్డింగ్‌కు తీసుకురావడానికి కిలోమీటర్ దూరం ఉందన్నారు. ఒక్కోసారి మహిళలకు కూడా పురుషులే షేవింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని పడకలకు అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలని, కార్మికులకు రెస్ట్‌రూమ్ కల్పించాలని 22 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.సుబ్రహ్మణ్యం, చినబాబు, మునిరాజా బుజ్జి, చిన్న, వాసు, ఆనంద్, రుయా ఆసుపత్రి కమిటీ నాయకులు యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహులు, అధ్యక్షులు ముని చంద్ర, మధు, సుబ్రహ్మణ్యం, శివకుమార్, అన్నా స్వామి, కాంచన, నవమణి, రాధా, శాంత కుమారి, దేవి పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు వ్యాపారులను లీగలైజ్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

గత 26 సంవత్సరాలుగా తిరుమలకు వెళ్లే శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు చిరుతిండ్లు అమ్ముకుంటూ పొట్టపోసుకుంటున్న వారిని వ్యాపారాలను చేసుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వ్యాపారస్థులను లీగలైజ్ చేయాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టిటిడి అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల యూనియన్ (సిఐటీయు అనుభందం) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఏ ప్రభుత్వం వస్తే వారు వారి మద్దతుదారుల కోసం శ్రీవారి మెట్టు వద్ద వ్యాపారాలు చేసుకోనే వారిపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ రక్తగాయాలు చేస్తున్నారన్నారు. గత వైసిపి హయాంలో మూకుమ్మడి దాడులు చేసి వ్యాపారస్థుల తలలు పగులకొట్టారని అన్నారు. 2019లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకు శ్రీవారి మెట్టు వ్యాపారుల సమస్యలను తెలుపుతూ వినతిపత్రం ఇచ్చామని, పరిష్కరించాలని అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్నను ఆదేశించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తిరుమలకు వెళ్లే కాలినడక మార్గాల్లో ఒక్కో మార్గానికి ఒక్కో నిబంధనను టిటిడి అధికారులు అమలు చేస్తున్నారని, చిరుత పులి సంచరించిన మార్గంలోకొత్త దుకాణాలను ఏర్పాటు చేశారని, పులులు తిరగని శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారులను వ్యాపారం చేసుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. శ్రీవారి మెట్టు మార్గంలో చిరు వ్యాపారులు శేషాచలం అడవిలో అక్రమంగా ఎర్రచందనం కొల్లగొట్టేవారిని 116 మందిని అధికారులకు పట్టిచ్చారని, ఆ మార్గంలో కాలినడకన వెళ్ళే భక్తులు ఎవరైనా ఆరోగ్యం సరిలేక అస్వస్థతకు గురయితే వ్యాపారులుగా మానవతా దృక్పథంతో వారికి సేవలు చేసి ఆస్పత్రులకు తరలించారన్నారు. శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారాలు చేసుకోవచ్చని, అందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని అటవీశాఖ అధికారులు లేఖ కూడా ఇచ్చారన్నారు. పొట్టకూటి కోసం నిస్వార్థంగా ఇలాంటి మంచి పనులు చేస్తున్న వారిపై టిటిడి అధికారులు మానవత్వంతో ఆలోచించి వారిని లీగలైజ్ చేయాలని, లేని పక్షంలో చిరు వ్యాపారుల కుటుంబసభ్యులతో కలసి ఈ నెల 21న తిరుపతి టిటిడి పరిపాలన భవనం వద్ద నిరవధిక దీక్ష చేస్తామన్నారు. శ్రీవారి మెట్టు చిరువ్యాపారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకులంగా స్పంచాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల యూనియన్ అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి మధు, కోశాదికారి యుగంధర్, మల్లిఖార్జున, రెడ్డిప్రకాష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు సమగ్రాభివృద్ధికి కృషి : కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ల సమగ్ర అభివృద్ధికి కషి చేస్తున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ అరుణ తెలిపారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి సాగిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నగరాన్ని సుందరీకరణ చేసేలా కట్టమంచి చెరువు, గంగినేని చెరువులతోపాటు పార్కులను అభివృద్ధి చేసి నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కషి చేస్తున్నాం.

ప్రస్తుతానికి చిత్తూరు నగరంలో ఏ డివిజన్లోనూ తాగునీటి సమస్య అనేది లేదు. ఎన్టీఆర్ జలాశయంలో సమృద్ధిగా నీరు ఉండడంతో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా నీటిని అందిస్తున్నాం. ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఉందని తెలిసిన వెంటనే ఆ ప్రాంతానికి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాము. చిత్తూరు నగరంలో పురాతనంగా నిర్మించినటువంటి డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాల్వల నిర్మాణాలపై అనధికారిక కట్టడాలను తొలగించడంతోపాటు కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తున్నాం. దీనివల్ల వర్షపు, మురుగునీరు నీవా నదిలో కలిసిపోయి రోడ్లపై ప్రవహించకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఇంటింటా చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. ఎప్పటికప్పుడు తడి చెత్త ,పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నాము. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిని దష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రతి గురువారం డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తున్నాము. ప్రతి సోమవారం నగరపాలక సంస్థలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించడం జరుగుతుంది.

చిత్తూరు నగర సమాగ్రాభివృద్ధి కోసం పని చేస్తున్న నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బందికి నగర ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలి. నగరాన్ని సర్వాంగసుందరంగా ఉండేలా కష్టపడి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సహకారం అందించాలి. నగర అభివద్ధి కోసం సకాలంలో ఇంటిపన్ను, కులాయి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలి. ప్రజల సహకారంతోనే నగర అభివద్ధి సాధ్యమవుతుంది.

డాక్టర్ అరుణ, నగర కమిషనర్

శ్రీకాళహస్తిలో భూ అక్రమాలు కోకొల్లలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో శ్రీకాళహస్తిలో భూ అక్రమాలు కోకొల్లలుగా జరిగాయని టీడీపీ బిసి విభాగం రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆరోపించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేలాది ఎకరాల అసైన్డ్ భూములను అనుభవిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద,మధ్యతరగతి రైతు కుటుంబాలను తన అధికార బలంతో బెదిరించి సొంతం చేసుకున్న వైసిపి కీలక నేతల అక్రమాలను బయట పెట్టడానికి లోతైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాలెం, తొట్టంబేడు, రామచంద్రాపురం, బోనుపల్లి, చిట్టత్తూరు, కంచనపల్లి, నెల్లిమాను కండ్రిగ, కాసరం, కనపర్తి తదితర గ్రామాలలో ఫ్రీహోల్డ్ అయిన అసైన్డ్ భూములను బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైసిపికి చెందిన బడా నేతల అక్రమాల బండారం బయట పెట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, శ్రీకాళహస్తి గ్రామీణ మండలానికి చెందిన వేల ఎకరాల అసైన్డ్ భూములను దోచుకున్న దొంగల ముఠాను పట్టుకోవడమే కాకుండా, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. టీడీపీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు చింతగింజల సునీల్, శివ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సులేమాన్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

సప్లమెంటరీ డిగ్రీ పరీక్షల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని వార్షిక సంవత్సరపు డిగ్రీ సప్లమెంటరీ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పరీక్షలు నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వియూ పరిధిలో డిగ్రీ 1990 సంవత్సరం నుంచి 2015 సంవత్సరం వరకు బిఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ, బి మ్యూజిక్, బిసిఏ, బి డ్యాన్స్, బిఏ ఓరియంటల్ లాంగ్వేజెస్, బిహెచ్ఎం డిగ్రీ విద్యార్థులకు సంవత్సరం విధానంలో పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇదే చివరి అవకాశం అని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. ఒక సబ్జెక్టు రెండు సబ్జెక్టులు అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులకు యూనివర్సిటీ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మరొకసారి అవకాశం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఎస్ వి యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డాట్ ఇన్ వెబ్ సైట్ ని గాని, ఆన్లైన్ గేట్ వే పద్ధతిలోగా పరీక్ష ఫీజును చెల్లించవచ్చన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని కేవీ అగ్రహారం కాలనీకి చెందిన మణెయ్య(42) విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. శుక్రవారం గ్రామస్తులు మాట్లాడుతూ కేవీఎం అగ్రహారం కాలనీకి చెందిన మణెయ్య, గ్రామంలో మరి కొందరితో కలిసి రైతు పొలలకు చెట్ల ఆకు కత్తిరించడానికి కూలి పనులకు వెళ్లాడు. చెట్టుపై ఉన్న విద్యుత్ తీగను గమనించక కత్తిరిస్తుండగా ప్రమాదానికి గురై అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడ బిడ్డలు ఉన్నారు. అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లాలో గురువారం రాత్రి చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్ చేసింది. తిరుచానూరులో చెడ్డీ గ్యాంగ్ కలకలం రేపింది. కొత్తపాళెం లేఅవుట్‌లోని ఓ ఇంటి ప్రహరీ గోడ దూకి దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు . బీరువాలో నగలు, నగదుతో పరారయ్యారు. బనియన్లు, డ్రాయర్లు ధరించి, ఒంటికి ఆయిల్ తెల్లగా రాసుకొని మారణాయుధాలతో దొంగలు ఇంట్లోకి ప్రవేశించిన దృశ్యాలు అక్కడున్న సిసి కెమెరాల్లో రికార్డయ్యాయి. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చెడ్డీ గ్యాంగ్ ఎంట్రీతో తిరుపతి జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్త మైంది. పరారీలో ఉన్న దొంగల ముఠా కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా తిరుచానూరు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.



సిసి కెమెరాల్లో నమోదైన దృశ్యాలు

స్పీకర్‌ను కలిసిన బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుక్రవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల వెంకన్న దర్శనార్థం వచ్చిన అయ్యన్నపాత్రుడు ఆయన కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకం గా కలిసి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అయ్యన్నపాత్రుడి ఆశీస్సులు తీసుకున్నారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ

తండ్రి, కుమార్తె మృతి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని నెల్లేపల్లెకు సమీపంలో శుక్రవారం కారు, ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి గాయాలయ్యాయి. వారిలో తండ్రి, పెద్ద కుమార్తె మృతి చెందారు. తల్లి, మరో కుమార్తె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లె – బొబ్బిగానిపల్లెకు మధ్యలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వున్న బాలగంగనపల్లె గ్రామానికి చెందిన అబ్బాస్ హుస్సేన్(30), ఇతని భార్య హాసీమా(26), కుమార్తెలు షబ్నం (3), తమ్జీమ్ (6నెలలు)కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలంలోనే అబ్బాస్ హుస్సేన్ మృతి చెందగా, ఆసుపత్రి లో చికిత్స పొందుతూ వీరి పెద్ద కుమార్తె షబ్నం మృతి చెందారు. తల్లి, మరో కుమార్తె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైజెపి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరు కమ్యూనిటీ హాల్లో పేదలకు శుక్రవారం సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ క్లబ్ రీజినల్ ఛైర్మన్ ఆర్‌వి రావు, లయన్స్‌క్లబ్‌ఆఫ్ గూడూరు వైజెపి అధ్యక్షు డు మనోజ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యాదవ్, సెక్రటరీ శీనయ్య పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో వున్న ఎర్రచందనం దొంగలు

ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధిలోని భాకరాపేట రేంజిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అదుపు లోకి తీసు కొని, వారి నుండి ఏడు ఎర్రచందనం దుంగలు, ఒక కారు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసు లు తెలిపారు. టాస్క్ ఫోర్స్ బాధ్యు లు, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పి శ్రీనివాస ఆధ్వర్యంలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి బృందం గురువారం సాయంత్రం భాకరాపేట పరిసర ప్రాంతాలలో అటవీ అధికారులతో కలసి కూంబింగ్ నిర్వహిం చారన్నారు. శుక్రవారం ఎర్రవారి పాలెం మండలం ఉస్తి కాయల పెంట వద్దకు చేరు కోగా అక్కడ కొంతమంది ఎర్రచందనం దుంగ లను కారులో లోడ్ చేస్తూ కనిపించా రన్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు లొంగి పోవాలని హెచ్చరించి చుట్టుముట్టారన్నారు. అదుపులోకి తీసుకున్న వారు తమిళనాడు తిరుపత్తూరు జిల్లాకు చెందిన అనుమాన్, సెంజి వేడి, చిన్న వేడి, మురుగేశన్, ఆయనార్, శివానందంగా గుర్తించామన్నారు. ఈ ఘటనపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ లో సిఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

పోలీసుల అదుపులో ప్రేమ జంట

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: విజయవాడకు చెందిన ఓ ప్రేమ జంటను తిరుచానూరు పోలీసులు అదుపులకు తీసుకున్నారు. విజయవాడ భవాని పురానికి చెందిన అలేఖ్య కనిపించడం లేదని వారి తల్లిదండ్రులు భవానిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసుల ద్వారా తిరుచానూరులో ఉన్నట్లు తెలుసుకొని ఇక్కడ పోలీసులకు భవానిపురం పోలీసులు సమా చారం అందించారు. 11 సంవత్సరాలుగా ప్రేమిస్తున్న సాయి శివను ఇష్టపడి, ఈనెల 15వ తేదీన వివాహం చేసుకున్నానని, తామిద్దరం మేజర్లు అని, తమ ఇష్టపూర్వకం గా వివాహం చేసుకున్నామని ఇందులో ఎవరు బలవంతం లేదని పోలీసులకు ప్రేమ జంట తెలిపారు. తమ తల్లిదండ్రుల ద్వారా తమకు ప్రాణ హాని ఉందని, తిరుచానూరు పోలీసులు తమకు రక్షణ కల్పించాలని ప్రేమికురాలు పోలీసులను కోరారు. తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ ఈ ఘటనపై స్పందిస్తూ భవానిపురం పోలీసులు ఫిర్యాదు మేరకు ప్రేమ జంటను అదుపులోకి తీసుకున్నామని, అక్కడ పోలీసులకు వీరిని అప్పగిస్తామని తెలిపారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన
అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని
సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి,
సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఉపాధి హామీ ఆఫీసు
సదుం మండలం, చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని
బంగారుపాళ్యం

In the Court of the Xth Additional District Judge, Tirupati.
Gop No. 227 / 2024

Between :
1. M. Amudavalli, W/o Late, M. Dilli Babu
2. M. Suresh (Minor), S/o Late M. Dilli Babu
3. M. Midun Kumar (Minor),S/o Late M. DilliBabu
Rep. by Mother/ Guardian M. Amudavalli
All are residing at, No. 9-37, Kanchukota Street, PapaNaidupeta (V) & Post, Yerpedu Mandalam, Tirupati District, A.P. ....Petitioners

And

NIL ....Respondents

జనరల్ నోటీసు

రెండవ మరియు మూడవ వాదికి తల్లి అయిన మొదటి వాది తిరుపతి X వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మొదటి వాదిని రెండవవాది మరియు మూడవ వాది యొక్క సంరక్షణ కర్తగా నియమించి కొనుగోలు దారు అయిన యం. ధర్మయ్య రెండవ వాది మరియు మూడవ వాదుల తాతగారి అయిన సదరు షెడ్యూలు దాఖల ఆస్తి కొరకు విక్రయపత్రము పురష్కరించుకుని రిజిస్ట్రర్ విక్రయం జరిగినది. సదరు యం. ధర్మయ్య మరణించిన తేది. 12-06-2021, సదరు రెండవ మరియు మూడవ వాది తండ్రి యం. ఢిల్లీబాబు మరణించిన తేది. 09-05-2017, కావున సదరు ఒకటవ వాది సదరు షెడ్యూలు దాఖల ఆస్తిని ఇతరులకు అమ్ముటకు పై కనిన Gop No. 227 / 2024 కేసును దాఖలు చేసినారు. సదరు Gop 02-09-2024 తేది నాటికి వాయిదా వేయబడినది. ఎవరైనా వ్యక్తులు మొదటి వాదిని రెండవ వాది మరియు మూడవ వాదులకు యొక్క సంరక్షణ కర్తగా నియమించి రిజిస్ట్రర్ విక్రయపత్రము ఇతరులకు అమ్ముటకు సదరు షెడ్యూలు ఆస్తి ఏదేని ఆక్షేపణ కలిగిన తమ ఆక్షేపణలను 02-09-2024 తేదిన ఉదయం 10.30 గం॥లకు గౌరవ న్యాయస్థానము నందు వ్యక్తిగతంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై పొందుపరచగలరు. లేనిపక్షంలో గౌరవ న్యాయస్థానము సదరు విషయములను చట్టప్రకారము తీర్మానించబడును.

SCHEDULE

Chittoor District - Present Tirupati District - Sri. Balaji Registered District - Puttur Sub District - Puttur Municipality & Mandalam, No.30 Puttur town, Puttur Group, Govindha palayam Village accounts, Dry Sy. No.206/14A, total extent Ac. 39-21 cents, hectors 15.860 at Gate Puttur, Thati Thopu Street, old 17 th ward area, Now New 24th ward, New Door No.24-33/A Zinc sheet house. In that measurements and boundaries.

East to West 15 feets and North to South 108 feets in that vacant site. In that East to West 15 feets, North to south 30 feets, in that Zinc sheet house.

East : House of B. Saraswathamma
West : House of Ballari Ganeshan & Common Wall
North : House of Vasudeva Mudali
South : Thati Thopu Veedhi

By order of Court

V.M. NARENDRA KUMAR, B.A.,B.L
VMN. KUMAR, B.COM., B.L.,
G. GURUNATH, LLB.,
ADVOCATES, TIRUPATI/PUTTUR

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PUTTUR
(In the matter of matrimonial jurisdiction)
D.O.P. No, 19 OF 2024

Between:
M.Usha Rani @N.Usha Rani ...**Petitioner**
And:
N. Srinivasulu ...**Respondent**

NOTICE TO THE RESPONDENT BY WAY OF PUBLICATION

To
N. Srinivasulu, S/o. N.Nadipi Mandadi, No.49 Katikapalli Village, Kothapalli Mitta Post, S.R.Puram Mandal, Chittoor District,

Please take notice that, the petitioner has filed the above Petition, for dissolving the marriage of the petitioner and the respondent, dated 16-09-2011 and the said case is posted to 23-08-2024, for the appearance of Respondent, the respondent is directed to appear on that day ie., 23-08-2024 at 10.30 am., before this Hon'ble court, either in person (or) through an Advocate and file your objections if any, if you have fail to do so, the matter will be decided exparte against you.

Sri.GALI RAMESH, B.Com, B.L.,
Sri. N. Nadamuri, LL.B.
Sri P.Lakshminarayara LL.B.,
Kum.S. Nadiya, B.Com, LL.B.
Sri C. Sai Naresh, LL.B.,
Advocates/Puttur

IN THE COURT OF THE ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): PUTTUR
I.A.No:285/2023
O.S.No. 176/2023

Between:
B. Janardhan Reddy ...**Petitioner/Plaintiff**
And:
D. Venkateswarlu and others ...**Respondents/Defendants**

NOTICE TO THE RESPONDENT No: 1

To
R1: D.Venkateswarlu, S/o Chinna Bojjaiah, Residing at, Nakkalampalli Village, Pachikapallam Post, Vedurukuppam mandal, Chittoor District.

Please take notice that the petitioner/plaintiff have filed above suit against you before the Hon'ble Addl Civil Judge (Junior Division): puttur and the same ts posted to 23.08.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 23-08-2024 at about 10.30 A.M. and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.

By Order
Sri. G.Payani, B.A. B.L.,
Advocate for the Plaintiff. Puttur.

IN THE COURT OF THE ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): PUTTUR
O.S.No. 176/2023

Between:
B. Janardhan Reddy ...**Plaintiff**
And:
D. Venkateswarlu and others ...**Defendants**

NOTICE TO THE RESPONDENT No: 1

To
D1: D.Venkateswarlu, S/o Chinna Bojjaiah, Residing at, Nakkalampalli Village, Pachikapallam Post, Vedurukuppam mandal, Chittoor District.

Please take notice that the petitioner/plaintiff have filed above suit against you before the Hon'ble Addl Civil Judge (Junior Division): puttur and the same ts posted to 23.08.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 23-08-2024 at about 10.30 A.M. and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.

By Order
Sri. G.Payani, B.A. B.L.,
Advocate for the Plaintiff. Puttur.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): PUTTUR
I.A.No.42/2024, I.A.No:43/2024
I.A.No.44/2024, A.S.No.24/2023

Between:
A. Nataraja Achari ...**Petitioner/Appellant**
And:
V.Krishnamachari and others ...**Respondents/Defendants**

NOTICE TO THE RESPONDENT No: 11

To
R 11: D.Kairna, W/o late Babu Saheb, Residing at, Basavareddi Palle, Marripalli Postk, S.R.Puram Mandal, Chittoor District.

Please take notice that the petitioner/Appellant has filed above appeal against you and others before the Hon'ble civil court (Senior Division): puttur and the same is posted to 10.09.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 10-09-2024 at about 10.30 A.M. and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.

By Order
Sri. M.NAGARAJU, B.A. B.L.,
Advocate for the Petitioner/Appellant.
Tirupati.

తుడ అధికారులతో ప్రాజెక్టు పరిశీలిస్తున్న ఆదిమూలం

అరణియార్ ప్రాజెక్టు చేపలు ఎంతో రుచికరం

ప్రజాశక్తి - పిచ్చాటూరు

సినిమా షూటింగ్‌లకు అనువైన స్థలమని, అరణియార్ ప్రాజెక్టు చేపలు ఎంతో రుచికరంగా ఉంటాయని, ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మార్కెటింగ్ మాజీ ఛైర్మన్ ఇలంగోవ రెడ్డి, తుడ వైస్‌ఛైర్మన్ వెంకట నారాయణతో కలిసి శుక్రవారం పర్యటించారు. అరణియార్ వద్ద రూ.1.85 కోట్లు తుడా నిధులతో నిర్మిస్తున్న వ్యూ టవర్, బోటింగ్ జట్టి, చిల్డ్రన్ పార్కు పనుల పురోగతిని పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అనంతరం విలేకరులతో ఎంఎల్ఎ మాట్లాడుతూ తూర్పు మండలాల్లోని రైతులకు ఐదువేల ఎకరాల్లో పంట పొలాలకు నీరు అందిస్తూ, 450 మత్స్యకార కుటుంబాలకు చేపల ద్వారా జీవనభృతిని అరణియార్ ప్రాజెక్టు అందిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు వద్ద తెలుగు, తమిళ సినిమా సన్నివేశాలు, పాటలు, సీరియల్స్ షూటింగ్స్ జరిగాయన్నారు. శోభన్‌బాబు, బాలకృష్ణ, విజయశాంతి, విక్టరీ వెంకటేష్ తదితరులు సినిమా షూటింగుల్లో పాల్గొన్నారని తుడా వీసీకి వివరించారు. పుత్తూరు – చెన్నయ్ జాతీయ రహదారి పక్కన ఉండటం వల్ల యాత్రికులకు ఎంతో అనువుగా ఉంటుందని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ మదన్ గోపాల్ రాజు, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధా రాణి, ఏఎస్ఐ కష్ణమరాజు, ఇరిగేషన్ ఏఇ లోకేష్, బాల, టీడీపీ నాయకులు బాలరాజు, అరుల్ ప్రకాష్, రజినీ పాల్గొన్నారు.

భవిష్యత్‌కు పాఠశాలలు కీలకం : సుమిత్ మెహతా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

భవిష్యత్తుకు పాఠశాలలే చాలా కీలకమని లీడ్ గ్రూప్ సీఈఓ సుమిత్ మెహతా తెలిపారు. ది పల్స్ ఆఫ్ స్కూల్ లీడర్ సర్వేను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆకాంక్షలు, వారి సవాళ్లు, ఏమి పని చేస్తున్నాయి, ఏమి మార్చాలి అనేది తెలుసుకోవడం ముఖ్యం అన్నారు. తాము మల్టీ -మోడల్ లెర్నింగ్ ద్వారా ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి సాంకేతికతను ఉపయోగించడానికి ఇంటిగ్రేటెడ్ సిస్టం ద్వారా మల్టీ లెర్నింగ్ ప్రవేశపెట్టామన్నారు. ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ఉపయోగిస్తున్న 94శాతం పాఠశాలలు తమ విద్యార్థుల్లో మంచి విశ్వాసం పెంపొందించిందని తాము నివేదించినట్లు చెప్పారు.

చేపల చెరువు వేలం వాయిదా : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో శెట్టిపల్లిలోని చేపలచెరువు, చక్రాల బండకు ఈ నెల 17న నిర్వహించాల్సిన వేలంను వాయిదా వేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలనా కారణముల రీత్యా ఈ బహిరంగ వేలం వాయిదా వేస్తున్నామని తెలిపారు. తదుపరి తేదీని త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.







'జనసేన'లోకి సునీల్ చక్రవర్తి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

వైయస్సార్సీపీ నాయకులు, రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్యం శెట్టి సునీల్ చక్రవర్తి జనసేన పార్టీలో చేరారు. తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, యువ నాయకులు అరణి మదన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి సమక్షంలో శుక్రవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అతనితో పాటు ఆయన మిత్రుడు నజీర్ భాష జనసేనలో చేరారు.



చేపల చెరువుకు వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

చేపల చెరువుకు వేలం పాట

ప్రజాశక్తి - ఓజిలి: మండల పరిధిలోని మాచవరం గ్రామ చేపల చెరువు వేలం పాట సర్పంచి పిండుకూరు మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. గత రెండుసార్లు వివిధ కారణాలతో చేపల చెరువు వేలం పాట వాయిదా పడింది. ఈవోపిఆర్ డి మోహన్ , పంచాయతీ కార్యదర్శులు మస్తానయ్య , షేక్ సిరాజ్ శుక్రవారం ఉదయం సజావుగా వేలం పాట నిర్వహించారు. రూ లక్ష ,94 వేల రూపాయలకు కొల్లూరు రవి చేపల చెరువు వేలం పాటను దక్కించుకున్నారు. చేపల చెరువు వేలం పాట వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు , ఓజిలి ఎస్ఐ రవిబాబు , పెళ్లకూరు ఎస్ఐ కర్ర శ్రీకాంత్ , పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిండుకూరు మధు రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.

హంస వాహనంపై ద్రౌపది దేవి విహారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి హంస వాహనంపై ద్రౌపది దేవి విహరించారు. మొదలియార్ సంఘం నాయకులు రాజా మేస్త్రి కుమారుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బి ఆర్ యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలో మంగళ వాయిద్యాలు నడుమ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా స్వామిని ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు, మహిళలు అధికంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ల సంఘం సభ్యులు నాయకులు అమ్మావారిని దర్శించుకున్నారు.

మాట్లాడుతున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

ముదిరాజ్‌లకు సముచిత స్థానం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ముదిరాజులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక మహేష్ కళ్యాణ్ సదన్ లో 'ముదిరాజ్ అభినందన సభ'ను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముందుగా ముదిరాజ్ సామాజిక వర్గంలో 2023-24 విద్యా సంవత్సరంలో 500 కు పైగా మార్కులు సాధించిన సుమారు 100 విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించి ఆర్థిక ప్రోత్సాహకాలను అందజేశారు. ముదిరాజుల భవన నిర్మాణం సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయపరంగానూ మంచి అవకాశాలు కల్పిస్తామంటూ భరోసా ఇచ్చారు. ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వైవి రమణయ్య, గురుమూర్తి, కోనేటి అయ్యప్ప, పిల్లారి బత్తినయ్య, చిట్టేటి చిన్నా పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కల్పనే ధ్యేయం : పీడీ రాజశేఖర్

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్ : ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా, జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి చూపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని డ్వామా పీడీ రాజశేఖర్ చెప్పారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేసేందుకు కూలీలు ఆసక్తి చూపడంతో కూలీల సంఖ్య పెరిగిందన్నారు. గత ఏడాదితో పోల్చితే ప్రస్తుతం రోజు వారి పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య బాగా పెరిగింది. వర్షాలు విస్తారంగా కురవడంతో కూలీలు పనులు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా పనులు చేసేందుకు రైతు కూలీలు వస్తున్నారు. మామిడి పెంపకంలో రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా మంచి గుర్తింపును సాధించింది. వ్యవసాయ రైతులకు. గ్రామీణ పేద కూలీలకు. సన్నా చిన్నకారు రైతులకు ఉపాధి హామీ పథకం తోడ్పాటు అందిస్తోంది.

చిన్నా సన్నకారు రైతులు ఎకరా నుంచి ఐదు ఎకరాల్లోపు వరకు మామిడి చెట్ల పెంపకానికి మూడేళ్ల పాటు ఎకరాకు సుమారు లక్ష రూపాయలను రైతులకు రాయితీగా అందజేస్తున్నాము. దీంతో రైతులు ఆర్థికంగా నిలదుకొని మామిడి చెట్ల పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు చిత్తూరు జిల్లాలోని 31 మండలాల్లో 2,51,981 మంది జాబ్ కార్డులు పొంది ఉన్నారు అందులో 1,96,629 కుటుంబాల్లో అవసరాన్ని బట్టి ఉపాధి పనికి హాజరవుతున్నారు. జిల్లాలో ఉన్న లక్షలాదిమంది ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులు చేసుకోవడం ద్వారా ఉపాధి పొందడం ఆనందదాయకం. జాతీయ ఉపాధి హామీ లక్ష్యం మేరకు పనులు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్కరూ పస్తులు ఉండకుండా ఉపాధి కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ మేరకు జిల్లా యంత్రాంగం జిల్లాలోని

ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు

ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తోంది. ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి ఉపాధి హామీ కూలీలకు ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉపాధి హామీ ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేస్తున్నాం.

పండ్ల తోటల పెంపకం

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతుల కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా మరిన్ని పండ్ల తోటలు పెంచేందుకు వెసులుబాటు ఉంది. మామిడి చెట్లతో పాటు మునగ, డ్రాగన్ ఫ్రూట్స్, దానిమ్మ, జామ, ఉసిరి, కొబ్బరి తోటలు పెంపకం, సీతాఫలం మొదలైన పండ్ల తోటలు, పూల తోటలు పెంచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం నుండి చేయూత అందిస్తున్నాం. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పనులు కల్పించడం ద్వారా రైతుల ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతోంది. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం ద్వారా రైతుల పొలాల్లో మామిడి చెట్లు పెంపకం ద్వారా ఆర్థిక వద్ధి సాధించవచ్చు. పొలాల చుట్టూ సరిహద్దు కందకాలు నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ ఏడాది అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు మామిడి పెంపకం లక్ష్యం 6వేల ఎకరాలు. సీసీరోడ్లు, బిటి రోడ్స్, సీసీ డ్రైన్స్ 96 కి.మి, సిరికల్చర్ షెడ్లు లక్ష్యం 180 షెడ్లు, పశువుల, గొర్రెల షెడ్లు కోళ్ళ షెడ్ల లక్ష్యం 875 షెడ్లు, అమృత్ సరోవర్స్ 86 పనులకు 516 లక్షలు, ఫాంపోండ్స్ 2,7856 పనులకు 3527.73 లక్షలు, హౌసింగ్ 90 పనిదినాలు 1,8,206 పనులకు 5028.93 లక్షలు, పెరిఫెరల్‌బండ్ 1,895 పనులకు 2183.63 లక్షలు, సోక్‌పిట్స్ 163 పనులకు 22.03లక్షలు, స్టగర్ట్‌ట్రెంచెస్151 పనులకు 916.50 లక్షలు, రెనోవేషన్ ఆఫ్ కమ్యూనిటి పాండ్స్ 79 పనులకు 1247.20లక్షలు, రోడ్స్ 76 పనులకు 315.50 లక్షలు, పశుగ్రాసం పెంపకం కోసం 58 పనులకు 141.17 లక్షలు, బ్లాక్ ప్లాంటేషన్ 64 పనులకు 2370.50 లక్షలు, కమ్యూనిటీ వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్ 677 పనులకు 1707.77లక్షలు, పండ్లతోటల పెపంకం 4, 120 ఎకరాల్లో 4944.00లక్షలు, ఇతర పనుల కోసం 172 పనులకు 484.46 లక్షలు మొత్తంగా జాతీయ ఉపాధిహామీ ద్వారా 28,534 పనులకు రూ. 23,405.42 ఖర్చు చేస్తున్నాం.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ రవికుమార్ చౌదరి పిలుపు

ప్రజాశక్తి - క్యాంపస్ : మేనేజ్‌మెంటు కోసం చదివిన విద్యార్థులు కార్పొరేట్, వ్యాపార రంగంలో వస్తున్న నూతన పోకడల కనుగుణంగా వివిధ రకాల నైపుణ్యాలను పెంపొందించుకొని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత రంగాలలో రాణించాలని ఆర్‌సిఆర్ మేనేజ్‌మెంట్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వి రవికుమార్ చౌదరి పిలుపు నిచ్చారు. తిరుపతి కరకంబాడి రోడ్డులోని ఆర్‌సిఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కళాశాల గ్రాడ్యుయేషన్ డే, సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానంగా మారుతుందని, వ్యక్తి శక్తిగా మారాలంటే విద్యతో పాటు సానుకూల దృక్పథం, నిజాయితీ, విశ్వసనీయత, సామర్థ్యం వంటి నైపుణ్యాలు అవసరం అన్నారు. విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలను కాలానుగుణంగా నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వి.రవికుమార్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఎంబీఏ కోర్సు సర్టిఫికెట్ తో పాటు వివిధ రకాల యాజమాన్య నైపుణ్యాలతో పాటుగా కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాల్లో ఎంతో చలాకీగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా మేనేజ మెంటు విద్యార్థులు భవిష్యత్తు పరిణామాలను అంచనా వేయడం, జట్టుకు ప్రేరణ కలిగించడం, సమన్వయంతో వ్యవహరించడం, సమస్య వచ్చినప్పుడు పరిష్కార మార్గాలు వెతికి, చేసిన లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగడం వంటి అంశాలలో చాకచక్యంగా వ్యవహరించాలన్నారు. 20

కళాశాల గ్రాడ్యుయేషన్‌డేలో పాల్గొన్న ఆర్‌సిఆర్ మేనేజ్‌మెంట్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు

నైపుణ్యాలు కలిగిన వ్యక్తులు భవిష్యత్తులో వివిధ మల్టీ నేషనల్ కంపెనీలకు సీఈవోలుగా, మేనేజర్లు గా ఉన్నతంగా రాణిస్తారని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్ శివ ప్రసాద్ వర్మ మాట్లా డుతూ ఒక చిన్న విజయం కోసం విద్యార్థులు ఎంతో నీతి నిజాయితీగా కష్టపడి చదివి తే ఉన్నత రంగాల్లో రాణించవచ్చు న్నారు. విద్యార్థులు తమలక్ష్యాల కోసం నిరంతరం పరిశ్రమ చేయక తప్పదన్నారు. మేనేజ్ మెంటు కోర్సులు వివిధ సెమిస్టర్ లలో ఉన్నత మార్కులతో రాణించిన విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహం, మెడల్స్ తో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ చౌదరి, కరస్పాండెంట్స్ ప్రసాద్ వర్మ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి వై. నిరీష, ఎంసీఏ విభాగాధిపతి లలిత, అధ్యాపకులు సతీష్, మురళి, మణికంఠ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హైస్కూలులో ఆదివారం చెన్నై కి చెందిన కెవిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. గూడూరు నియోజక వర్గంలోని ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్ కుమార్

వైభవంగా అర్జునుడి తపస్సు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలో స్థానిక ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునుడి తపస్సు ఘటన అత్యంత వైభవంగా నిర్వహించారు. నంది వాహనంపై పార్వతీ పరమేశ్వరులు ఊరేగారు. అర్జునుడికి పాశుపతాస్త్రం అందించడానికి స్థానిక శివాలయం నుండి వివిధ పుష్పాలతో నంది వాహనంపై ఊరేగుతూ అర్జునుడికి పాశుపతాస్త్ర ం అందించారు. అనంతరం అర్జునుడు నుంచి పుష్పాలను భక్తులకు అందించారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

ద్రౌపది దేవి బ్రహ్మోత్సవాల భాగంగా అమ్మవారికి బలిజ సంఘం ఆధ్వర్యంలో అలుగు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి చీర సారెను ఊరేగిస్తూ తీసుకొచ్చారు. మంచినీళ్ల గుంట వద్ద కుండ పై కత్తిని నిలిపి అలుగు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు శివయ్య, నాయకులు బలిజ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాల సారె తీసుకెళుతున్న బలిజ సంఘం నాయకులు

DOCUMENTS MISSING

This is to certify that Sri S. Ashok Kumar, age 35 years S/o R. Sudhakar, r/o Aruru Village, Irugulam Post, Sathyavedu Mandal, Tirupati District who came to PS on 14-08-2024 at 10.30 AM and lodged written report stated that he has lost his Original Land document at Pichatur Bye pass road, vide document No.255/2006, Survey Number 344/1, Khata No.1110, total land 1 acre 46 cents. As per the instructions of our superior officers, we are not entitled to issue Missing/Lost certificate pertaining to land records. In this regard efforts were made to trace out the same Pichatur and surrounding places, but in vain. Hence the applicant is advised to approach concerned authorities for further action.
Contact Details:S.ASHOK KUMAR, CELL: 8925089546

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNER
MCOP NO: 98/ 2019

Udayakumar ...Petitioner
Vs
A.P.Gopikrishna and another ...Respondents

To
A.P.Gopikrishna, S/o.A.M.Ponnuranga Mudaliar, Sri Bharathi Motor Service, 19-9-7, B4, Kennady Nagar, Tirupathi, Chittoor District, Andhrapradesh.
...1st Respondent

Please take Notice that the above case was filed by the Petitioner for Compansation, same was posted for your appearance to make any Objection on 6/08/2024 at 10.30 A.M. either in person or through your counsel if you fail to appear on that day case will be decided as Exparte.

S.C.PALLAVAN, B.SC.,B.L.,
Counsel for Petitioner

పోలీసులు యూనిఫామ్ ధరించాలి

- శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం
- గూడూరు డిఎస్‌పి బి వెంకటరమణ

ప్రజాశక్తి -కోట : పోలీసులు విధులు నిర్వహించేటప్పుడు తప్పకుండా యూనిఫామ్ ను ధరించాలని గూడూరు డిఎస్పి బి వెంకటరమణ అన్నారు. శుక్రవారం కోట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కోట మండలంలో ఎక్కువగా విద్యా సంస్థలు ఉండడంతో కళాశాల విద్యార్థులు విద్యార్థినులు, మహిళల పట్ల ఈవ్ టీజింగ్ లకు పాల్పడ కుండా ఉండాలనే ఉద్దేశంతో అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. కోట పట్టణం, విద్యానగర్ కళాశాల ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం, ముగింపు సమయాల్లో పోలీసుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు చూసుకుంటామన్నారు. ఆర్ అండ్ బి రోడ్లపై ప్రయాణి కులకు, ఇతర రవాణా సౌకర్యాలకు ఆటంకం కలగకుండా వ్యాపారస్తులు ప్రవర్తించకూడదని, రోడ్లపై ఎక్కువసేపు వాహనాలను ఉంచితే జరిమానా విధిస్తామన్నారు. వాహనదారులు అతివేగంగా వెళ్ల కూడదని ఒకవేళ వెళితే వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని, కోట, విద్యానగర్ ప్రాంతాల్లో రోడ్డు ను ఆక్రమించి ట్రాఫిక్ సమస్యకు కారకులు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు.

తిరుపతి రూరల్ తహాశీల్దారుగా రామానుజులు నాయక్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి రూరల్ తహాశీల్దారుగా రామానుజులు నాయకులు నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇతర జిల్లాలలకు తిరుపతి జిల్లా తహాశీల్దారులను బదిలీ చేశారు. ఎన్నికలు పూర్తయి నూతన ప్రభుత్వం ఏర్పడడంతో తిరుపతి జిల్లాకు 32 మంది తహాశీల్దారులను నియమించారు. అయితే తిరుపతి రూరల్ తహాశీల్దారు పోస్ట్ లో చేరడానికి ఎవరూ ముందుకు రాలేదు. చిత్తూరు జిల్లా రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న రామానుజులు నాయక్ తిరుపతి రూరల్ తహాశీల్దారుగా రావడానికి సుముఖత వ్యక్తం చేయడంతో ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి రూరల్ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాలు గురి కావడం, కోర్టు కేసులు ఎక్కువ ఉండడంతో తహాశీల్దారుగా ఇక్కడ విధులు నిర్వహించడం కత్తి మీద సామ లాంటిదేనని రెవెన్యూ అధికారులు అంటున్నారు.

ఎస్ఐ పవన్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కోట : కోట ఎస్ఐగా పవన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పవన్ కుమార్ వాకాడు మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై కోట మండలానికి వచ్చారు.

దొంగ ఓట్లు, బూత్‌ల పెంపు, మార్పుపై విచారణ చేయండి..

ఏపీ ఎన్నికల అధికారికి ఎమ్మెల్యే నాని ఫిర్యాదు

ప్రజాశక్తి- రామచంద్రాపురం (తిరుపతి రూరల్): చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు నమోదు, పోలింగ్ బూత్‌ల మార్పు పై విచారణ చేపట్టాలని ఏపీ ఎన్నికల అధికారికి ఎమ్మెల్యే నాని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి, ఎక్స్ అఫిషియో కార్యదర్శి వివేక్ యాదవ్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులతో స్థానిక విమానా శ్రయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో దొంగ ఓట్లను అరికట్టేందుకు తన సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఎన్నికల అధికారికి ఆధారాలతో పాటు ఇచ్చారన్నారు. ఎంతో మంది అధికారులు ఇందులో భాగస్వాములయ్యారని, 2019కి ముందు దొంగ ఓట్లు నమోదు చేశారని, అవి ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. దొంగ ఓట్ల తొలగింపు కోసం అనేక పోరాటాలు చేశామని ఆయనకు తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా దొంగ ఓట్లను అధికారులు పూర్తిగా అరికట్టలేకపోయారని తెలిపారు. దొంగ ఓట్లను నివారించేందుకు, పోలింగ్ బూత్‌ల పెంపు, మార్పుపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్‌ను ఎమ్మెల్యే కోరారు. వీటిపై పూర్తి విచారణ జరిపించి దొంగ ఓట్లను పూర్తిగా నిర్మూలించాలని, దొంగ ఓట్ల నమోదుకు పాల్పడిన అధికారులను శిక్షించాలని లిఖిత పూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు ఏ ఈశ్వర్ రెడ్డి, వి సుబ్రహ్మణ్యం నాయుడు, కోరా హరిప్రసాద్, ఎల్ సురేంద్ర నాయుడు, ఏ మధు నాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే నాని

ఎంబిఏ, ఎంసిఏ సర్టిఫికేట్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి 2024 సంవత్సరానికి వివిధ విశ్వవిద్యాలయంల్లో యంబిఏ, యంసిఏలో చేరడానికి నిర్వహించిన ఎపి ఐ సెట్ - 2024లో ర్యాంక్ పొంది, యస్వీయూలో యంబిఏ, అండ్ యంసిఏ సీట్లు పొందిన విద్యార్థులు 16-08-2024 నుండి 21-08-2024 వరకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో ఒరిజినల్ సర్టిఫికేట్లతో పరిశీలనకు రావాలని విశ్వవిద్యాలయ డిఓఏ డైరెక్టర్ తెలిపారు. ఈ మేరకు శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం భూపతినాయుడు శుక్రవారం మాట్లాడుతూ అడ్మిషన్ పొందిన విద్యార్థుల సర్టిఫికేట్లను పరిశీలించి, ఆ రోజే ఫీజు చెల్లించాలని తెలిపారు. యస్వీయూలో యంబిఏ, యంసిఏ సీట్లు పొందిన విద్యార్థులందరూ పేర్కొన్న తేదీలలో స్టేట్ బ్యాంక్ మిద్దెపైన ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో రిపోర్ట్ చేయాలని వారు కోరారు. ఈ ఆరు రోజుల్లో ఏ రోజైనా రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. విద్యార్థులు గుర్తించాలని సూచించారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సూపరు వైజర్

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కోట నార్త్ ఎస్టి కాలనీలో అంగన్‌వాడీ సిడిపిఓ ముని కుమారి, అంగన్‌వాడీ సూపర్వైజర్ ఐ కృష్ణమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోట నార్త్ ఎస్టీ కాలనీలో 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహాలు చేయకూడదని పలువురు తల్లులకు సూచించారు. ఒకవేళ వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను క్షుణ్ణంగా వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. పోషకాహారం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ముని కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐ కృష్ణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా తులసి మహత్యం ఉత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తులసి మహత్యం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి, విశ్వరూప దర్శనం కల్పించారు. ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు గోవిందరాజస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ దేవి, భూదేవి సమేత గ్రోవిందరాజస్వామి బంగారు వాకిలి చెంత సింహాసనంపై వేంచేపు చేశారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామివారి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో అర్చకులు తులసి మహత్యం పురాణ పఠనం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో చేనేత సంఘం ఆధ్వర్యంలో ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి సహకరించండి

ఎమ్మెల్యేకు యుటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి -వెంకటగిరి: విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు ఎం కుమార్ స్వామి, ఆదినారాయణ, సోమశేఖరు మాట్లాడుతూ జిఓ 117ను రద్దు చేసి జిఓ ఎంఎస్ నెంబరు 53, తేదీ. 12.10.2020 ప్రకారం టీచర్లను కేటాయించాలని కోరారు. ప్రీప్రైమరితో పాటూ 1 నుండి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడిపే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని,హైస్కూల్స్లో రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి పనిభారం తగ్గించడం, హైస్కూళ్లలో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు. ఒక కిలోమీటర్ పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం, స్థానిక ప్రాంతాల పరిస్థితులను బట్టి మధ్యాహ్న భోజన పథకం మెనూ సవరించేలా నిబంధనను తీసుకురావాలన్నారు. మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించడం, గిరిజన ప్రాంతాలలో ప్లస్ టూ స్కూలును ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌లను, భాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించడం, కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించడం, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల , పిజిటిలకు జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలని, పాఠశాలలకు రావలసిన అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయించి, విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు విద్యారంగ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తారని తెలిపారన్నారు.

వెంకటగిరి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
100 రోజుల ఉపాధి హామీ
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం
ఆంధ్రప్రదేశ్
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
44 వ
వార్షికోత్సవం
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం- చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
44 వ
వార్షికోత్సవం
నగరపాలక సంస్థ కార్యాలయము - చిత్తూరు
"ప్రతి అక్షరం ప్రజల పక్షం" అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.
నగరపాలక సంస్థ - చిత్తూరు

నేటి నుంచి మెడికల్ రెప్స్ వైద్య సేవలు బంద్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా మహిళ ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్యచేసినందుకు నిరసనగా శనివారం నుంచి ఆదివారం వరకు వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర నాయకులు టి రామకష్ణ, కార్యదర్శి బి కిరణ్ తెలిపారు. శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎం ఆనంద్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బలిజలకే గంగమ్మ గుడి ఛైర్మన్ ఇవ్వాలి : ఆర్కాట్ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ బలిజలకే గంగమ్మ గుడి ఛైర్మన్ ఇవ్వాలని బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. తిరుపతి ఎన్జిఓ కాలనీలోని ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు నివాసంలో ఎంఎల్ఎను స్వయంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గుడి ఛైర్మెన్ బాధ్యతలు కూటమి గెలుపునకు ముఖ్య పాత్ర వహించిన బలిజలకే కేటాయించాలని బలిజసేన తరపున విన్నవించుకున్నట్లు తెలిపారు. అధిష్టానానిదే తుది నిర్ణయమని ఎంఎల్ఎ చెప్పడం గమనార్హం. బలిజసేన నాయకులు నీలాద్రి, ఆముదాల తులసీరామ్, ఆముదాల గిరి పాల్గొన్నారు.



'ఏ' వన్ కాంట్రాక్టర్ మొండి వైఖరి విడనాడాలి

తిరుపతి సిటి : తిరుపతి రుయా, మెడికల్ కాలేజ్, ప్రసూతి హాస్పిటల్‌లో ఏ వన్ కాంట్రాక్టర్ మొండి వైఖరి విడనాడి పని చేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల నాలుగు నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాక్రిష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం నుండీ ఏఐటియుసి నగర సమితి ఆధ్వర్యంలో మూడు ప్రాంతాలలో నిరసన దీక్షలను కార్మికులు చేపట్టారు. మూడేళ్లుగా పిఎఫ్ డబ్బులు జమ చేయడం లేదన్నారు. ఎ1 కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 24వేల జీతం ఇవ్వాల్సి ఉండగా, పదివేలు కూడా దాటడం లేదన్నారు. ఎన్‌డి రవి, చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

పాడి రైతుల ప్రణాళికలు సిద్ధం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పాడి రైతుల అభివద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. స్థానిక పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తి, తొట్టంబేడు మండలాలకు చెందిన పశు వైద్యులు శుక్రవారం సమావేశమయ్యారు. వికసిత్ భారత్-2047 లక్ష్య సాధన కోసం కషి చేయాలన్నారు. పశు వైద్యులు డాక్టర్ రవీంద్ర వర్మ, ఊహా, అరుణ్ కుమార్, శరత్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

'కొబ్బరి రైతులను ఆదుకుంటాం'

ప్రజాశక్తి-కుప్పం రూరల్: కుప్పం నియోజకవర్గంలోని గ్రామాలలోని కొబ్బరి రైతులను ఆదుకుంటామని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పిఎస్ మునిరత్నం తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని గ్రామాలలో పర్యటించి కొబ్బరి చెట్లను పరిశీలించి, అంతు పట్టని వైరస్‌తో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నట్టు గుర్తించారు. వీటి వల్ల కొబ్బరి రైతులు నష్టపోతున్నారని, వీలైనంత త్వరలో నివారణ చర్యలు చెప్పాడుతామని, అవసరమైతే సీఎం చంద్రబాబు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రైతులను ఆదుకుంటామన్నారు.

మాదిరెడ్డిపల్లిలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: యాదమరి మండలంలోని రసూల్ నగర్‌ను శుక్రవారం డీఎంహెచ్‌వో ప్రభావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డెంగీ కేసు నిర్ధారణ అయిన గృహాన్ని సందర్శించారు. ప్రజలకు దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామంలో నెలకొన్న పారిశుధ్యం గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వృధాగా వీధుల వెంబటి పారుతున్న నీటిని అరికట్టాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయితీ సెక్రటరీ గోపీనాథ్‌ను ఆదేశించారు. మాదిరెడ్డిపల్లి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ రెడ్డిని ఆ గ్రామ పారిశుధ్యంపై వివరిస్తూ లెటర్‌ని వెంటనే పంపించాలని, సదరు విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారి వారికి తెలిపాలని ఆదేశించారు. సబ్ యూనిట్ అధికారి పీరు సాహెబ్ ద్వారా జరుగుతున్న డెంగీ నివారణా కార్యక్రమాలను, ఏడేస్ లార్వా సర్వేను కూడా పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బైక్‌కి వేలం పాట

ప్రజాశక్తి-సదుం: సదుం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న హీరో ద్విచక్ర వాహనాన్ని శనివారం మధ్యాహ్నం 2గంటలకు వేలం నిర్వహించనున్నట్లు సదుం ఎస్ఐ షేక్ షావల్లి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఈబీ అధికారుల పర్యవేక్షలో వేలం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు బైక్‌ని వేలం పాడుకోవాలన్నారు.

వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సమాజానికి సేవలు అందిస్తున్న మహిళ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైద్యులు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించకపోవడం అత్యంత దారుణమన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. తక్షణం దీనిపై స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని, నిందితులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అమ్మవారి సేవలో ఏపీ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): మూలస్థాన ఎల్లమ్మ ఆలయాన్ని ఏపీ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం లక్ష్మీనారాయణ దంపతులతో పాటూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులతో పాటు ఏపీ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులకు ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందిం చారు. మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, వైఎస్ మణి రెడ్డి , ఆలయ ఈవో రామకృష్ణారెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ తనిఖీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: మండలంలోని అడవికొడి యంబేడు ఇసుక రీచ్‌ను తహశీల్దారు రమేష్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజు సిఐతో కలిసి శుక్రవారం రీచ్ వద్ద ట్రాక్టర్ డ్రైవర్లతో రికార్డులు, ఆన్‌లైనులో నమోదు చేసుకున్న బిల్లులను ఆరా తీశారు. తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సరైన రీతిలో ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో రెవెన్యూ, పోలీస్ శాఖను సమన్వయ పరచుకుని సకాలంలో ప్రజలకు ఇసుక అందించేందుకు ట్రాక్టర్లు, లారీలతో సరఫరా చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటేష్, ఆర్ఐ సుధాకర్, వీఆర్వో నాగభూషణం, రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి: ఎంపీపీ

- పలువురు ప్రజాప్రతినిధులు డుమ్మా

ప్రజాశక్తి-సోమల: మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని సమావేశ మందిరంలో ప్రారంభమైన సమావేశం తూతూ మంత్రంగా 47నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. జెడ్పీటీసీ అమాస కుసుమ కుమారి, వైస్ ఎంపీపీ ప్రభాకర్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరైయ్యారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందించాలని ఆదేశించారు. నాడు నేడు పనులు త్వరితన పూర్తి చేస్తామని ఎంఈవో శ్రీరాములు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ అవసరమైన మేరా కరెంట్ వినియోగించుకొని సహకరించాలన్నారు. అడుసుపల్లి, పత్రపల్లి గ్రామాల వద్ద త్వరలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు స్పష్టం చేశారు. పంటలకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఏఈ సుధాకర్ కోరారు. తహశీల్దార్ బెన్నురాజు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించి మాట్లాడారు. పాయలగుట్ట గ్రామ వాసుల సమస్యలపై చర్యలు చేపడతామన్నారు. ఇంకా గ్రామాల్లో శ్మశన వాటికలు లేని చోట స్థలం కేటాయిస్తామని చెప్పారు. వంకలు, వాగులు ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. ఏనుగుల సమస్యల పరిష్కారం కోసం సోలార్ కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అటవీ శాఖ ఎఫ్‌బీవో ఇంద్రాణి తెలిపారు. సమావేశానికి ఆర్అండ్‌బి, ఆర్టీసీ, ఇరిగేషన్, ఉద్యానవన శాఖ, అగ్నిమాపక శాఖ ఇంకా పలు శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీవో నారాయణ, ఈవోఆర్‌డి లక్ష్మీదేవి, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకి పరిష్కారం చూపాలి: కలెక్టర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలోని మండలాభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిస్కార వేదిక విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, కుప్పం ఆర్‌డీవో శ్రీనివాస్ రాజులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అందిన అర్జీలను ఆయా శాఖలకు కేటాయిస్తూ, కాలపరిమితి లోపున సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్, వివిధ శాఖల నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు పురస్కారాలు

ప్రజాశక్తి-సదుం: సదుం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవిన్యూ అధికారులకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ప్రశంసా పత్రాలు అందించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో డిప్యూటీ తహశీల్దార్ పీ.కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫణికుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు పురుషోత్తం, బావాజీ, గ్రామ సర్వేయర్ మహమ్మద్ ఉస్మాన్ ఘనీ, కంప్యూటర్ ఆపరేటర్ వీరభద్ర, గ్రామ సహాయకులు హరికుమార్‌లు అందుకున్నారు.

వైద్యురాలి ఘటన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడ్డ ఉన్మాదిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుత్తూరులో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్ వెంకటేష్, పుత్తూరు పట్టణ కార్యదర్శి ఉమేష్ చంద్ర మాట్లాడుతూ మహిళా ముఖ్యమంత్రి పాలిస్తున్న పశ్చిమ బెంగాల్‌లో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తా మెడికల్ కాలేజీలో, హాస్పిటల్లో సీసీ కెమెరాలు కూడా పని చేయకపోవడం దారుణ మన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి బాధ్యత తీసు కొని వెంటనే ఆ ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.

'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు'

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని వారికి బలిజ మహిళా సంక్షేమ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ సంస్థ గౌరవ అధ్యక్షురాలు సారంగం లక్ష్మి భరోసా ఇచ్చారు. పట్టణంలోని బనిగి సాహెబ్ పేటలో నివసిస్తున్న బిటెక్ విద్యార్థిని రాపూరు మాధురికి శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో రూ.ఐదువేల ప్రోత్సాహక బహుమతి అందించారు. దాతగా పైడా నాగేంద్ర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు పైడా సిద్ధేష్ కుమార్, లక్ష్మి దంపతులు అందిం చారు. గౌరవ అధ్యక్షురాలు సారంగం లక్ష్మి మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గంలో 75 శాతం మంది పేద, దిగువ మధ్యతరగతికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని వారికి బలిజ మహిళా సంక్షేమ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇస్కా సువర్ణలక్ష్మి, ఉమాదేవి, ఉష, రాధా పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ప్రతిష్టను నిలబెట్టాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని పెంచి ఉద్యోగ సంఘాల ప్రతిష్టను నిల బెట్టాలని ఏపీజీ ఈఏ సంఘం పుత్తూరు తాలూకా అధ్యక్షులు ఎల్ జి రవికుమార్ పేర్కొన్నారు. ఏపీజీ ఈఏ సంఘం గుర్తింపు దినోత్సవం పుత్తూరు తహశీల్దారు ఆధ్వర్యంలో గుర్తింపు దినోత్సవ వేడుకలను తహశీల్దారు కార్యాల యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏపీజీ ఈఏ పుత్తూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు రవి కుమార్‌ను కార్యదర్శి జి మోహన్ బాబు, కోశాధికారి సుగుణ, ఉపాధ్యక్షు లు పెంచల య్య, తిరుమలయ్య, ప్రచార కార్యదర్శి శ్రీహరి రాజు, రవి చంద్ర, ఉప కార్యదర్శి గురు స్వామి, ఉద్యోగులు శాలువా కప్పి పూల మాలవేసి ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ లక్షలాది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, వారికి సరైన దృక్పథంతో దిశానిర్దేశం చేస్తున్న ఏపీజీ ఈఏ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కెఆర్ సూర్య నారాయ ణ, వారిని అనుసరించే రాష్ట్ర కార్య వర్గా నికి, జిల్లా, తాలుకాల కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ సేవలకు ప్రశంస

ప్రజాశక్తి-యంత్రాంగం: విధుల్లో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రకటించారు. వివిధ శాఖలకు సంబంధించిన వారికి విశిష్ట సేవా ప్రశంసా పత్రాలను గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా అందించారు.

సపోర్ట్ సంస్థ అధ్యక్షులు, నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు జోసఫ్ రాజు, విజయ్‌కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్, జీడీ నెల్లూరు, పాపిరెడ్డి, రెడ్ క్రాస్ జీడీ నెల్లూరు మండల అధ్యక్షులు, లక్ష్మీపతి, ఈవోఆర్‌డీ, కార్వేటినగరం, హరిప్రసాద్, వ్యవసాయ అధికారి, సదుం మండలం, డాక్టర్ సురేఖ, వైద్య అధికారి, వెదురుకుప్పం మండలం జయపాల్, వసతి గృహం వంట మాస్టర్, ఎస్ఆర్ పురం మండలం

సోమల మండలం బీఎల్‌వోలు పలమనేరు ఆర్‌డీవో చేతుల మీదుగా ప్రశంసా ప్రతాలను అందుకున్నారు. తమ్మినాయునిపల్లి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్, సోమల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటాచలపతి, కందూరు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి.మల్లికార్జున, అన్నెమ్మగారిపల్లి పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి

'అడంగల్‌లో పేరు మార్చి భూమి కాజేశారు'

విలేకరులతో మాట్లాడుతున్న బాధిత కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: తాతల కాలం నుంచి అనుభవిస్తున్న తమ భూమి అడంగల్ మరొకరి పేరుతో మార్చేసి తమకు అన్యాయం చేశారంటూ యాదమరి మండలం పేరకూరు గొల్లపల్లికి చెందిన నాగరాజు కుటుంబం మీడియాను ఆశ్రయించింది. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో బాధితులు నాగరాజు, పవన్ కళ్యాణ్, మణికంఠ, పార్వతీయులు మాట్లాడారు. యాదమరి మండలం పేరకూరు గొల్లపల్లిలో సర్వేనెంబర్ 258/1,2,3లో నాలుగున్నర ఎకరా వ్యవసాయ భూమి తమ తాత చంద్రయ్య పేరుపై ఉండేదని, ఈ భూమిని రెండు ఏడ్ల క్రితం అడంగల్‌లో మార్చి వీఆర్వో సుబ్బయ్య, గ్రామ సర్వేయర్ పూర్ణచంద్ర, శేఖర్ పేరిట మార్చి వేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఆశ్రయించిన న్యాయం చేయడం లేదని వాపోయారు. సెటిల్మెంట్ భూమిని డీకేటి భూమిగా మార్చి తమకు తీవ్ర అన్యాయం చేస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి వేణుగోపాల స్వామి తెప్పోత్సవాలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఈ నెల 17నుంచి టీటీడీ ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి తెప్పోస్తవాలు నిర్వహించ నున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 17 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెప్పోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ అధినేత బండి చిరంజీవి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. తిరుపతిలోని ఎస్వీ అరవింద కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేపడతారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును వెంటనే రద్దు చేయాలి'

ఎస్సీ వర్గీకరణపై గళం విప్పిన నాయకులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు చలపతి, దొరబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మాల ఉపాధ్యాయ, వివిధ సంఘం నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ అసంబద్ధమైన ఎస్సీ వర్గీకరణను చేపట్టకూడదని, గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మరల అదే సుక్రీం కోర్టు వర్గీకరణ చేపట్టాలని తీర్పు ఇవ్వడం దళిత సోదరులైన మాలలకు చీకటి రోజులని అన్నారు. అన్నదమ్ములుగా కలసిఉంటున్న మాల, మాదిగల మధ్య చిచ్చురేపడం భావ్యం కాదని, అణగారిన వర్గాలైనటువంటి దళితులకు మరింత విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు బక్కచిక్కిన దళితుల మధ్య చిచ్చులు రేపడం మంచిది కాదన్నారు. అసంబద్ధమైన ఈ వర్గీకరణను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. జాతీయ దళితనాకుల పిలుపు మేరకు ఈ నెల 21న చేపట్టబోవు భారత్ బందుకు భారీ స్థాయిలో పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్వేటినగరం సీఐ హనుమంతప్పను కలసి 21న నిర్వహించే భారత్ బంద్‌కు అనుమతి కావాలని వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు కిరణ్‌కుమార్, వెంకటేష్, అడ్వికేట్ దినకర్, నాయకులు ప్రవీణ్ కుమార్, సోముశేఖర్, సర్పంచ్ సుందర్రాజ్ పలువురు పాల్గొన్నారు.

పేదలకు అన్నం పెట్టడంలోని ఆనందమే వేరు..

- ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-పలమనేరు: పేదలకు అన్నం పెట్టడంలో కలిగే సంతృప్తి, ఆనందమే వేరని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బస్టాండ్ కూడలిలో శుక్రవారం అన్న క్యాంటీన్‌ని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కడుపు నింపే ఉద్దేశంతో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం దురుద్దేశంతో మూసి వేసిందన్నారు. పక్క రాష్ట్రాల్లో క్యాంటీన్లను కొనసాగించాయని అయితే జగన్ రెడ్డి ఇక్కడ అన్న క్యాంటీన్ల నిర్వీర్యాయానికి పూనుకోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల డిపాజిట్లు గల్లంతయ్యేలా వారికి ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగాలని ఆయన కోరారు. కార్యక్రమానికి గతంలో సహకరించిన దాతలను ఆయన అభినందించారు. అనంతరం పలువురు పేదలకు ఆయన స్వయంగా భోజనం వడ్డించడంతో పాటు అక్కడే టిఫిన్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డీవో మనోజ్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టీడీపీ నాయకులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రమణ్యం గౌడు, నాగరాజు, ఖాజా పీర్, మురళి, కిషోర్ గౌడ, రంగనాథ్, సోమశేఖర్ గౌడ, ఆనంద్, నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనధికార బ్యానర్లు తొలగించండి

- నగరంలో కమిషనర్ డాక్టర్ జె.అరుణ విస్తృత తనిఖీలు

ఫ్లెక్సీల తొలగింపును పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరంలో రోడ్డుపైకి వచ్చిన, ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న అనధికార బ్యానర్లు, ఫ్లెక్సీలు సత్వరం తొలగించాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని రోడ్లపై ఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రమాదకరంగా ఉన్నాయని సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు రావడంతో.. శుక్రవారం కమిషనర్ నగరంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కొంగారెడ్డిపల్లి కలెక్టర్ బంగ్లా రోడ్డు, గాంధీ సర్కిల్, సంతపేట, ఎమ్మెస్సార్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో బ్యానర్ల తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. రోడ్లపై రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నగరంలో బ్యానర్లు, ఫ్లెక్సీల ఎర్పాటు కోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. తనిఖీల్లో భాగంగా కమిషనర్ కార్మికులతో మాట్లాడారు. పనులు చేసే సమయంలో యూనిఫామ్, ఆప్రాన్, చేతికి గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలన్నారు. గురువారం పంపిణీ చేసిన ఆప్రాన్లు, ఇతర వస్తువులు సరిపోయాయా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకష్టుడు, ఎంహెచ్వో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం

- పెండింగ్లో ఉన్న ఐదు నెలల జీతాన్ని వెంటనే చెల్లించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా డిమాండ్

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల జీతాన్ని వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా, ఓబుల్ రాజు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుక్రవారం ఆసుపత్రి ఆర్ఎంఒకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రులలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చాలీ చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని అటువంటి వారికి నెల నెల జీతం ఇవ్వకుండా వేధించడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వం మారినప్పుడు నుంచి కార్మికులపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టాలని కోరారు. అలాగే యూనిఫాం, పాదరక్షలు, గ్లౌజులు అందించాల్సి ఉన్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. వంద పడకల ఆసుపత్రి ప్రారంభమైన సందర్భంలో అందుకు సరిపడా సిబ్బందిని కార్మికులను నియమించక పోగా ఆదనపు భారాన్ని ఉన్న కార్మికులపైకి నెట్టడం సరికాదన్నారు. వెంటనే అందుకు సరిపడా కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు లోకేష్, విజయమ్మ, బుజ్జమ్మ, ఈశ్వరమ్మ, నాగమ్మ, వేణుగోపాలు, రామకృష్ణ, నారాయణమ్మ, లలిత, దేవరాజులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

ప్రాంతీయ వైద్యశాలలో హాస్పిటల్లో కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా దేవేంద్ర, సెక్రటరీగా లోకేష్, వైస్ ప్రెసిడెంట్‌గా నారాయణమ్మ. కోశాధికారిగా బుజ్జమ్మ, లలిత, జాయింట్ సెక్రటరీగా విజయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివని రాష్ట్ర గౌడ్ కార్యదర్శి బుస నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గౌడ సంఘ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పాఠ్యాంశాల్లో గౌతు లచ్చన్న జీవిత చరిత్ర గురించి తెలిపే విధంగా పాఠ్యాంశాలు ఉంచాలని కోరారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కళ్ళు గీత

కార్పొరేషన్ డైరెక్టర్ మహేంద్ర, మండల గౌడ సంఘ అధ్యక్షులు ఎల్లప్ప గౌడ, మురళి గౌడ, మాణిక్యం గౌడ, ప్రభాకర్ గౌడ, గోపి గౌడ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల మీట్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల సాధారణ సర్వసభ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొనాలని కోరారు.

వేదమణికి నివాళి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని 49 కొత్తపల్లి మిట్టలోని సర్పంచ్ డివి డిల్లెయ్య భార్య వేదమణి గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, పలువురు నాయకులతో కలసి శుక్రవారం ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ డిల్లెయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. నారాయణస్వామి వెంట నాయకులు విజయబాబు, జనార్ధన్, గుణశేఖర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, గోవిందరెడ్డి, టీచర్ దొరస్వామి, దేవరాజులు రెడ్డి తదితరులు ఉన్నారు.

రామచంద్రారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-కార్వేటినగరం: వైసీపీ ఆవిర్భావం నుంచి మారుసాని కుటుంబ సభ్యులు ఎంతో కృషి చేశారని అందులో రామచంద్రారెడ్డి(61) అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ లోకనాథరెడ్డి సోదరుడు రామచంద్రారెడ్డి గురువారం మృతి చెందినట్లు సమాచారం అందుకున్న ఆయన శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, పలువురు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ప్రజాశక్తి-సోమల: వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు తమ ఇండ్లలో భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. ఆవులపల్లి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేషంగా అభిషేకాలు పూజలు జరిగాయి.

కార్వేటినగరం: వరలక్ష్మీ వ్రతం వేడుకలను మహిళలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీదౌపదీ ధర్మరాజుల ఆలయంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైసీపీ పట్టణ అధ్యక్షురాలు మోహన కుమారి ఆధ్వర్యంలో వెయ్యి మందికి వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రిని అందించారు. అలాగే శ్రీవేణు గోపాలస్వామి ఆలయ వద్దనున్న శ్రీలక్ష్మీదేవి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని చేపట్టారు.

కుప్పం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సాయి మాత సేవా ట్రస్ట్ అధ్యక్షులు జగదీష్ బాబు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ట్రస్ట్ తరఫున రవిక, పసుపు, కుంకుమ, గాజులు అందించారు.

రామకుప్పం: మండలంలో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమలు ఏర్పాటు చేసుకొని వివిధ పుష్పాలతో విశేషాలంకరణ చేసి అమ్మవారిని నెలకొల్పారు. అష్టైశ్వర్యాలతో ఉండాలని వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ పూజలు చేయించారు. శ్రీ పద్మావతి, వెంకటేశ్వర స్వామి, అన్నపూర్ణాంబ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి, గంగమ్మ ఆలయాల్లో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

SHRESTA HOSPITALS

#23-342/1, Beside Water Service Station, Puttur Road, Kongareddypalli, CHITTOOR

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

44వ వార్షికోత్సవం

సర్జికల్ స్పెషాలిటీ సర్వీసెస్
- జనరల్ సర్జరీ
- లాప్రోస్కోపిక్ సర్జరీ
- థైరాయిడ్ సర్జరీ
- రొమ్ము సర్జరీ
- పిత్తాశయం సర్జరీ
- క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు
- ప్రసూతి & గైనకాలజీ

సంతాన ప్రాప్తి సేవలు
- సాధారణ ఆరోగ్య పరీక్షలు
- ముందస్తు సంరక్షణ
- గర్భ సంరక్షణ
- సాధారణ కాన్పులు
- సిజేరియన్ విభాగం

Dr. Lokesh Bashyam, MBBS, MS (Manipal Hospital) FAMAS, DIPMAS (College of AMASI),APMC-52097, General & Laparoscopic Surgeon Mob: 7204070799, Ph: 08572-358516

Dr. G. Shalini, MBBS, DNB (OBG) Obstetrician, Gynacologist, Infelity Specialist& Laparoscopic Surgeon, Mob: 7204070799, Ph: 08572-358516

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
44వ వార్షికోత్సవం

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

OPERATION DIVISION EXECUTIVES (APSPDCL)

M. MUNICHANDRA
Excutive Engineer, Operation, Chittoor

C. SESHADRI REDDY
Dy.Excutive Engineer, Town, Chittoor

V.GNANESWAR
Dy.Excutive Engineer, Rural-2, Chittoor

S.PADMANABHA PILLAI
Dy.Excutive Engineer, Rural-3, Chittoor

E.MADHURI MOUNIKA
Asst.Excutive Engineer, Technical, Division Office

G.S. KESAVA CHANDRA
Asst.Excutive Engineer, Commercial, Division Office

R.RAJENDRA BABU
Asst. Engineer, Mittoor Section

D.BALACHANDAR
Asst. Engineer, Santhapeta Section

K.KESAVULU
Asst. Engineer, Greamspeta Section

S.MAHABOOB BASHA
Asst. Engineer, K.R.Palli Section

M.RAJA
Asst.Engineer, G.D.Nellore & Avalakonda Section

C.VARADARAJULU
Asst.Engineer, Palasamudram Section

T.S. NEERAJA (I/C)
Asst. Engineer, Penumuru Section

M.NARASIMHULU
Asst. Engineer, Puthalapattu Section

B.LOKESWARA REDDY (I/C)
Asst. Engineer, Rurals Chittoor Section

M. VISWA PRASAD
Asst. Engineer, Reddigunta Section

M.KARIMULLA KHAN (I/C)
Asst. Engineer, Kothapalli Section